


## కష్టపడి చదివితేనే
# ఉజ్వల భవిష్యత్తు

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**చింతలపాలెం, అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతిలో జరుగుతున్న సైన్స్ క్లాసు సందర్శించి విద్యార్థుల నోట్ బుక్స్ ను పరిశీలించి నిజ జీవితంలో ఉపయోగపడే ..మిగతా 2లో



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 12 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08

## గర్భిణీల వైద్య సేవల్లో
## నిర్లక్ష్యంగా
# ఉండొద్దు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** గర్భిణీ స్త్రీల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం ఆమె నల్గొండ మండలం, రాములబండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హై రిస్క్ ఏఎన్ సి కేసులు, కుక్క కాటుకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, ఈడిడీక్యాలెండర్,ఆసుపత్రిలో మందుల అందుబాటు, మలేరియా,డెంగ్యూ పరీక్షల నిర్వహణ తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ జమీర్ తో మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వారికి వైద్య సేవలు అందించాలని చెప్పారు.ఈ సందర్బంగా ఆమె ఆసుపత్రికి వస్తున్న జ్వరం కేసుల ..మిగతా 2లో





## ఆత్మ విశ్వాసంతోనే
# ఆర్థిక ప్రగతి

**మహిళా మార్ట్ విజయానికి బలమైన పునాది**

- ఆర్థిక సాధికారతకు వేదికగా ఖమ్మం మహిళా మార్ట్
- 30 లక్షల పెట్టుబడితో మహిళా మార్ట్
- మహిళా సంఘాల ఉత్పత్తులకు వేదికగా మారిన మార్ట్
- ప్రత్యక్ష, పరోక్షంగా వేల మందికి ఉపాధి
- మూడు నెలల్లో 25 లక్షల విలువైన ఉత్పత్తుల కొనుగోళ్లు
- మహిళా ఆర్థికాభివృద్ధికి వినూత్న అడుగులు





**ఖమ్మం, అక్షిత బ్యూరో :** ఏ రంగంలోనైనా రాణించ గలమన్న మహిళల ఆత్మ విశ్వాసంతోనే ఆర్థిక ప్రగతి సాధ్యం .మహిళాభ్యున్నతే కేంద్ర రాష్ట్రాల ప్రగతికి సంకేతం. మహిళలను ఆర్థిక ప్రగతి దిశగా తెలంగాణ సర్కార్ చర్యలకు ఉపక్రమించింది. కోటి మంది ..మిగతా 2లో

## మందుల
## కొరత రాకుండా
# చూడాలి

**ఔషధాలను అందుబాటులో ఉంచాలి**

**సెంట్రల్ మెడికల్ స్టోర్ ఆకస్మిక తనిఖీ**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి :** రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ ..మిగతా 2లో





## రుచికరమైన ఆహారం
# అందించాలి

- చదువుపైనే దృష్టి ఉంచాలి
- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- జడ్చర్ల తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల తనిఖీ
- కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జడ్చర్ల పట్టణంలో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల1 (ఇంగ్లీష్ మీడియం) జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు ..మిగతా 2లో



## మందుల కొరత రాకుండా చూడాలి



**మొదటి పేజీ తరువాయి...**

పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల న్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీల వైద్య సేవల్లో నిర్లక్ష్యంగా ఉండొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సి లో అందుబాటులో ఉన్న మందులు , ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణ లో పరిశుభ్రతను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అప్పజిపేటలో ఉన్న చందుపట్ల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రుచికరమైన ఆహారం అందించాలి



**మొదటి పేజీ తరువాయి...**

పరిసరాలను పరిశీలించారు. మెనూ పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆహారం అందించాలని ఆదేశించారు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలు, భోజనం,బోధన ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి ఉంచాలని,తలిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించార ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

# ఆత్మ విశ్వాసంతోనే ఆర్థిక ప్రగతి



**మొదటి పేజీ తరువాయి...**

మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం. అందివచ్చిన ప్రతి అవకాశాన్ని మహిళలకు కేటాయిస్తూ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వివిధ రకాల వ్యాపారాల్లో చోటు కల్పిస్తుంది. ప్రైవేట్ అద్దె బస్సులు, పెట్రోల్ బంకులు, కిరాణం, వెజిటేబుల్ బిజినెస్,టీ స్టాల్స్, మహిళా మార్ట్ లు ఇలా ఏ రంగంలో వీలు చిక్కితే ఆ రంగంలో మహిళా సంఘాలకు చోటు కల్పించింది. ఆయా రంగాల్లో మహిళలు చురుకైన పాత్ర పోషించి ఆర్థిక ప్రగతి దిశగా అడుగులు వేస్తున్నారు.ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ మూడు నెలల్లోనే విశేష ఫలితాలు సాధించింది. మహిళా సంఘాల కృషితో తయారైన ఉత్పత్తులకు మార్కెట్ లభించడంతోపాటు ఉపాధి అవకాశాలు పెరిగి, మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి.మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం లభించడమే కాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు సరుకులు నేరుగా చేరుతున్నాయి. సహజసిద్ధమైన, నాణ్యమైన ఉత్పత్తులపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ఈ మార్ట్ ద్వారా గ్రామీణ, పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. ప్రజలు, వినియోగదారులు చూపుతున్న విశ్వాసం మహిళా మార్ట్ విజయానికి బలమైన పునాది అయింది. త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు, విభాగాలను ప్రవేశపెట్టే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

### 25 లక్షల విలువైన ఉత్పత్తుల కొనుగోళ్లు

ఇప్పటివరకు మహిళా సంఘాల నుండి 25 లక్షల విలువైన ఉత్పత్తులు కొనుగోలు చేశారు. సాధారణ రోజుల్లో సుమారు 35 వేల రూపాయల సేల్స్ ఉండగా, వారాంతంలో 50 వేల రూపాయలను దాటుతున్నాయి. ఇప్పటివరకు రూ.18.75 లక్షల అమ్మకాలు జరగగా, మూడు నెలల్లోనే మార్ట్ లాభాల బాటలో పయనిస్తోంది. నేరుగా విక్రయాలు జరపడం వల్ల ఉత్పత్తిదారులకు లాభం అదే విధంగా వినియోగదారులకు సరసమైన ధర లభిస్తోంది.

### వెయ్యికి పైగా మహిళా సంఘాల ఉత్పత్తులు

ఈ మార్ట్లో 20 మండల సమాఖ్యల 95 మహిళా సంఘాల చే ఉత్పత్తి అయిన బియ్యం, బెల్లం, తేనే, మసాలా పొడులు, గానుగ నూనెలు, పూజా సామాగ్రి, పప్పులు, పిండులు, మిల్లెట్స్, చేనేత వస్త్రాలు, మట్టి పాత్రలు, వెదురు ఉత్పత్తులు, క్లీనింగ్ ప్రొడక్టులు, హస్తకళా వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. మహిళా సంఘాలు స్వయంగా తయారు చేయడం వల్ల నమ్మకమైన, నాణ్యమైన వస్తువులు తక్కువ ధరలలో వినియోగదారులకు చేరుతున్నాయి.

### ప్రత్యేక ఆకర్షణగా టీ క్యాంటీన్

వినియోగదారుల రాక పెరగడంతో టీ క్యాంటీన్ ను కూడా ఏర్పాటు చేశారు. రోజుకు సుమారు 4 నుండి 5 వేల రూపాయల సేల్స్ నమోదు అవుతోంది.









### వేలాది మహిళలకు ప్రత్యక్ష-పరోక్ష ఉపాధి

మహిళా మార్ట్లో ప్రస్తుతం ఐదుగురు మహిళలు భవాని, రజని, త్రివేణి, నాగలక్ష్మి పనిచేస్తున్నారు. వీరు కార్పొరేట్ స్థాయిలో మార్ట్ను విజయవంతంగా నడుపుతూ కుటుంబ ఆదాయానికి తోడ్పడటమే కాకుండా జిల్లా ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తున్నారు. పరోక్షంగా వందలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఉత్పత్తి, ప్యాకేజింగ్, రవాణా వంటి విభాగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి వేలాది మందికి జీవనోపాధి కలుగుతోంది.

### మహిళా సాధికారతకు ప్రభుత్వ వినూత్న అడుగులు

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తూ మహిళా సంఘాలను వ్యాపారా వేత్తలుగా తీర్చిదిద్దుతోంది. వడ్డీ కేని రుణాలతో పాటు పెట్రోల్ బంకులు, ఆదర్శ పాఠశాలలు, మహిళా క్యాంటీన్లు, స్కూల్ యూనిఫారమ్ స్టిచింగ్ వంటి రంగాల్లో అవకాశాలు కల్పించిన ప్రభుత్వం, ఇప్పుడు మహిళా మార్ట్లతో మరో అడుగు ముందుకు వేసింది. ఖమ్మం మహిళా మార్ట్ విజయవంతం కావడంతో, ఇతర జిల్లాల్లో కూడా విస్తరణకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. మహిళా సంఘాలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకొని, సమాజంలో ఇతర మహిళలకు ప్రేరణగా నిలుస్తున్నాయి. ఖమ్మం మహిళా మార్ట్ మహిళల శక్తిని, సృజనాత్మకతను, కృషిని ప్రతిబింబిస్తూ జిల్లాలో మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధికి, స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహానికి, సమాజ ప్రగతికి ఉదాహరణగా నిలుస్తోంది.

### ఖాళీగా ఉన్న నేను.. ఇప్పుడు 15 వేలు సంపాదిస్తున్నాను" - భవాని

"ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం మాతో పాటు ఎందరో మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. పోటీ పెరగడంతో కొత్త ఉత్పత్తులు తయారీకి మహిళలు ముందుకు వస్తున్నారు. మార్ట్ ప్రారంభించినప్పుడు ప్రొడక్ట్స్ తక్కువగా ఉండేవి. సేల్స్ ఎక్కువ అవడంతో మహిళా సంఘాలలో ఆత్మవిశ్వాసం పెరిగి ఉత్పత్తులను పెంచారు. తద్వారా ఎస్ హెచ్ జి, మార్ట్ రెండిటి రాబడి పెరుగుతోంది. ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. వినియోగదారులకు మరిన్ని ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చే విధంగా ఎస్ హెచ్ జిలతో సమన్వయం చేస్తున్నాము. గతంలో నేను ఖాళీగా ఉండేదాన్ని, ఇప్పుడు నెలకు 15 వేల రూపాయలు సంపాదిస్తూ మార్ట్ నడపడం గర్వంగా ఉంది" మాకు ఈ అవకాశం కలిపించిన ముఖ్యమంత్రికి జిల్లా యంత్రాంగానికి రుణపడి ఉంటామని అని భవాని ఆనందం వ్యక్తం చేసింది.

# కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి...**

వాటి బేసిక్ కెమికల్ ఫార్ములాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో జీవితంలో ఎలా స్థిరపడితే బాగుంటుందో పదో తరగతిలోనే నిర్ణయించుకొని దానికి తగ్గట్టుగా ఇంటర్, డిగ్రీ కోర్సులను ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి వేరు వేరు లైఫ్ స్టైల్స్ ఉంటాయని దానికి తగట్టుగా ఆప్షన్స్ ఎంచుకోవాలని సూచించారు. పదో తరగతిలో బాగా కష్టపడి చదివితే భవిష్యత్తు బాగుంటుంది కాబట్టి వార్షిక పరీక్షలకి ప్రణాళికలు తయారు చేసుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాలలో వివిధ సమస్యలు స్కూల్ భవనం శిథిలావస్థకు వచ్చినదని ,విద్యార్థులకు సరైన టాయిలెట్లు లేవని, స్కూలు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని గ్రామ పెద్దలు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయంలో స్థానికులంగా స్పందించి వెంటనే కావలసిన వసతులను కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు



శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నారాయణరావు, ఆర్ ఐ లు వాసుదేవరావు, ఆత్రేయ, అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట హాజరయ్యారు.

# గురుతరమైన బాధ్యత మీదే

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**






**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** అడవుల సంరక్షణలో గురుతరమైన బాధ్యత అటవీశాఖ అధికారుల పైననే ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా ఫారెస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షణ చేయడంలో విధినిర్వహణలో ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. తమ ప్రాణాలను అడ్డుపెట్టి అడవులను కాపాడుకోవడానికి అటవీశాఖ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయం అని ఆయన చెప్పారు. అడవులు కాపాడుకుంటేనే వర్షాలు బాగా కురిసి, రైతులు సంతోషంగా ఉంటారని ఆయన చెప్పారు . అటవీశాఖ అధికారుల చేతనే టూరిజం శాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇకో టూరిజంను ప్రచారం చేయడంలో మీ పాత్ర గొప్పదని అన్నారు. మన మహబూబ్ నగర్ లో విస్తారమైన అడవులు ఉన్నాయని, ఇప్పుడు చిరుతలు కూడా బాగా పెరిగి జనావాసాలకు వస్తున్నాయని ఆయన చెప్పారు. వన్యప్రాణులను రక్షించుకుంటూ, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా సమతుల్యత తోటి పనిచేస్తూ మీ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిం చాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఎఫ్ఓ సత్యనారాయణ, ఎఫ్ డిఓ గణేష్, ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ హై, కమాలుద్దీన్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ మామ**



**ఇబ్రహీంపట్నం అక్షితప్రతినిధి:** నియోజకవర్గ వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ మామ విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు, వాగులు, చెరువుల దగ్గరికి వెళ్ళొద్దని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు ఉండకూడదని, రైతులు పొలంలో ఉన్న బావుల దగ్గర వెళ్లేటప్పుడు వైర్లను గాని, స్టార్టర్ పెట్టెలను ఎవరు ముట్టుకోవద్దు అలాగే పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా రోడ్లు మునిగిపోవడం, మురుగునీరు ఉప్పొంగడం, వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, అవసరమైతే తప్ప బయటికి రావద్దని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మంజీరా నీటి కష్టాలు తీర్చాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే దృష్టికి పద్మానగర్ ఫేజ్

**2 సంక్షేమ సంఘం సభ్యులు వినతిపత్రం**



**అక్షిత న్యూస్ / గాజులరామారం :** గురువారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్ ఫేజ్ 2 సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని కలిసి కాలనీలోని పలు వీధుల్లో మంజీరా నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంజీరా పైప్‌లైన్ మరమ్మత్తు పనులను యుద్ధప్రా తిపదికన చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు సమస్య పరిష్కారం వరకు ప్రతి రెండు రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. అదనంగా, తాత్కాలికంగా అవసరమైన చోట్ల ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సంబంధిత విభాగాలను సూచించారు

# రికార్డ్ స్థాయిలో బొంగులూరు వివేకానంద యూత్ గణేష్ లడ్డూ వేలం పాట

**గణేష్ లడ్డూ వేలం పాటలో 2.35లక్షలు పలికి లడ్డు దక్కించుకున్న ఆదిభట్ల మాజీ కౌన్సిలర్ లావణ్య పాండురంగారెడ్డి**

**లావణ్య పాండురంగారెడ్డిని అభినందించి, శాలువాతో సన్మానం చేసిన వివేకానంద యూత్ సభ్యులు**

**వినాయకుని ఆశీస్సులు బొంగులూరు ప్రజల మీద ఉండాలి**

**ఆదిభట్ల మాజీ కౌన్సిలర్ లావణ్య పాండురంగారెడ్డి**



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఆదిభట్ల మున్సిపాలిటీలో గల బొంగులూరులో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి వినాయక నవరాత్రి లు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఆ మహాదేవదేవుని దర్శించుకుని లడ్డు వేలం పాటలో పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ లావణ్య పాండురంగారెడ్డి ఎంతో ఉత్కంఠంగా సాగిన వేలంపాటలో గణేష్ లడ్డూ ప్రసాదాన్ని 2.35 లక్షలకు కైవసం చేసుకున్నారు . ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ మహాదేవదేవుని దీవెనలు ఎల్లప్పుడూ అందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడిని కోరుకున్నానని, ప్రజలు ఎప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మహాదేవదేవుని ప్రార్థించాలని తెలియజేశారు.. ఈ ప్రసాదం నేను స్వీకరించినందుకు నాకు ఎంతో ఆనందంగా ఉన్నది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు , బొంగులూరు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ధర్మాసుపత్రిలో పేదరోగులకు అందని వైద్యం



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రం లోని గవర్నమెంట్ హాస్పటల్ లో పేదరోగులకు ప్రభుత్వ వైద్యం సరిగ్గాఅందడం లేదు.సరైన వైద్యం అందకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు రోగుల తరపు బంధువులు. సరైన వైద్యం అందించడం లేదని రోగుల బంధువులు డాక్టర్ లను నిలదీశారు.అంతేకాకుండా డాక్టర్ లకు తెలియకుండా బయట నుంచి ల్యాబ్ వారు వచ్చి డాక్టర్ పంపించారని చెప్పి బ్లడ్ టెస్టులకు రోగులవద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇది తెలిసినా వైద్య సిబ్బంది పట్టించుకోవట్లేదని పేషెంట్లు, పేషెంట్ల తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న కొంతమంది నర్సులు డబ్బులు అడుగుతు న్నారని,రోగులను ఎవరూ పట్టించు కోవటం లేదని,చిన్న రోగమైనా పెద్ద రోగమైనా ఖమ్మం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు అని రోగుల తరపు బంధువులు ఆరోపిస్తున్నారు అనారోగ్యంతో వైద్యశాలకు వస్తే డాక్టర్ లు, కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రిలోనే ప్రాణాలు వదిలేసే పరిస్థితి ఏర్పడిందని, బాత్రూ లు కూడా శుభ్రం చేయించడం లేదని, ఆసుపత్రి ఆవరణలో చెత్తాచెదారం,వాడిన ఇంజక్షన్లు,సూదులు బయటనే పడేస్తున్నారని, ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత పాటించడం లేదని , దుర్వాసన వల్ల ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు ఇబ్బందులు పడుతు న్నారు అని రోగుల తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. పేదప్రజల వైద్యం కోసం ప్రభుత్వ ఖజానా నుంచి కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతూ ఉన్నా ఆచరణలో పేషెంట్ల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైద్య సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యవస్థాపకులుగా ఎదగండి

**డాక్టర్ సోమేశ్వర్ ఉద్బోధ...**



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** ఫార్మసీ విద్యార్థులు తమదైన ప్రభావాన్ని సృష్టించడానికి వ్యవస్థాపకతను ఒక మార్గంగా ఎంచుకోవాలని, తద్వారా ఉద్యోగార్థిగా కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే వారిగా ఎదగాలని బెల్ ఫార్మాస్యూటికల్స్ కాస్మెటిక్స్ ఓర్సిమెడ్ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కె.సోమేశ్వర్ ఆకాంక్షించారు .గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'ప్రయోగశాల నుంచి ప్రారంభం వరకు: ఫార్మాస్యూటికల్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఒక కెరీర్ మార్గం'అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు.నేటి ఆరోగ్య సంరక్షణ రంగంలో ఫార్మాస్యూటికల్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ యొక్క కీలక పాత్రను డాక్టర్ సోమేశ్వర్ ప్రముఖంగా ప్రస్తావించారు.ప్రయోగశాల పరిశోధనను వాస్తవ ప్రపంచ పరిష్కారాలుగా మార్చడానికి వ్యవస్థాపకత సైన్స్,ఆవిష్కరణ, వ్యాపారాన్ని ఎలా వారధి చేస్తుందో వివరించారు. ఆవిష్కరణ, నాయకత్వం, వ్యూహం,శాస్త్రీయ జ్ఞానం అనే ముఖ్యమైన నైపుణ్యాలను ప్రస్తావిస్తూ, విద్యారంగం దాటి తమదైన ప్రభావాన్ని సృష్టించడానికి వ్యవస్థాపకతను



ఒక మార్గంగా చూడమంటూ విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు.ఆవిష్కరణ, ప్రీక్లినికల్ ధ్రువీకరణ, క్లినికల్ ట్రయల్స్, వాణిజ్యీ కరణలను వివరిస్తూ, ప్రయోగశాల నుంచి ప్రారంభం వరకు గల సాంకేతిక ప్రయాణాన్ని డాక్టర్ సోమేశ్వర్ విశదీకరించారు.ఈ ప్రక్రియను వేగవంతం చేయడంలో సాంకేతిక బదిలీ కార్యాలయాలు, ఇంక్యుబేటర్లు,క్రాస్-ఫంక్షనల్ బృందాలు,కృత్రిమ మేధస్సు,క్లౌడ్ ఆధారిత ప్రయోగశాల నిర్వహణ వంటి డిజిటల్ సాధనాల ప్రాముఖ్యతను కూడా ఆయన విడమరచి చెప్పారు.ఫార్మా వ్యవస్థాపకుడికి అవసరమైన కీలక సామర్థ్యాలను డాక్టర్ సోమేశ్వర్ ప్రస్తావిస్తూ,శాస్త్రీయ చతురత,నియంత్రణ,వ్యాపార వ్యూహం,నాయకత్వ స్థితిస్థాపకత వంటివి వాటిలో ఉన్నాయన్నారు.దీర్ఘ పరిశోధన-అభివృద్ధి కార్యకలాపాలు,నియంత్రణ సంక్లిష్టతలు,అధిక మూలధన అవసరాలు,మార్కెట్ పోటీ, నైతిక పరిగణనలు వంటి సవాళ్లను కూడా ఆయన ప్రస్తావించారు. వ్యవస్థాపకులుగా ఎదగదలచుకున్న వారికి అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం వంటి ఇంక్యుబేటర్లు,స్టార్టప్ ఇండియా, బీఏఆర్ఏసీ వంటి ప్రభుత్వ పథకాలు,అలాగే వెంచర్ క్యాపిటల్, ఏంజల్ ఇన్వెస్టర్లతో పాటు ఐఐటీలు,నైపర్ల సహకారాలను డాక్టర్ సోమేశ్వర్ వివరించారు. 'సైన్స్,వ్యాపారం మధ్య మీరు ఎంచుకోవాల్సిన అవసరం లేదు.వ్యవస్థాపకత అనేది వాస్తవ ప్రపంచ ప్రభావానికి ఒక వాహనం.ప్రయోగశాల నుంచి పడక వరకు మీరు ఉత్ప్రేరకంగా ఉండ వచ్చు' అంటూ తన ఆలోచనలను పంచుకున్నారు. తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, సత్కరించారు.

## సెప్టెంబర్ 17వ తారీకు ప్రధానమంత్రి మోడీ జన్మదిన సందర్భంగా గ్రామాలలో సేవా కార్యక్రమాలు

**రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో గల వైష్ణవి గార్డెన్లో ఇబ్రహీంపట్నం మండల బిజెపి అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నాడు సేవపక్వడ కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ మధుకర్ రెడ్డి, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పో రెడ్డి అర్జున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తారీఖున భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు 15 రోజులు మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో రక్తదానము, మొక్కలు నాటుట, వృద్ధులకు పండ్ల పంపకం, యువకులకు క్రీడా పోటీలు నిర్వహించడం లాంటి సేవకార్యక్రమాలు నిర్వహించాలని బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుగ్గారెడ్డి, మహిళా మోర్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్వేత, సుష్మ, సీనియర్ నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో పలు ప్రాంతాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పిలుపునిచ్చారు. ముఖ్యంగా విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్లొద్దని ఆయన సూచించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు నివసించ వద్దని సూచించారు.ఏలాంటి ప్రమాదాలు జరగకుండా బంటి ఫోర్స్ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా బంటి యూత్ ఫోర్ సభ్యులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## మాధాపూర్‌లోనీ ఎంపిపి స్కూల్‌కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేజి నిర్మాణం




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** హైదరాబాద్, మాధాపూర్‌లోని ఎంపిపి స్కూల్‌లో విద్యార్థుల కోసం స్టేజి నీ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్మించారు. ఈ స్టేజీని గురువారం రోజు లయన్స్ జిల్లా గవర్నర్ 320%ణ% లయన్ అమర్‌నాథ్ రావు ప్రారంభించారు. ఈ నిర్మాణానికి లయన్ గిరిజా రెడ్డి, డా. పి. సీత, జయశ్రీ మూర్తి, జ్వాల వైష్ణవి, మండవ శిల్ప విరాళాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు లయన్ కోనేరు రామసుందరి,, కార్యదర్శి లయన్ రిందా దేవి, స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు సమన్వయ పరిచారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసింహరాజు, రామమోహనర్ సౌభాగ్య, మర్రి ప్రవీణ్, ఈ.వి. రమణ ఆర్.ఎస్. తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన ఈ షెడ్, విద్యాభివృద్ధి పట్ల లయన్స్ క్లబ్ చూపుతున్న అంకితభావానికి నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల హితమే లయన్స్ అభిమతం గా ఎన్నో సంవత్సరాలనుండి పిల్లలు ఎండకు, వానకు మధ్యాహ్న భోజనం మట్టి లో చేస్తున్న పిల్లలు పరిస్థితి గమనించి, పరిశీలించి ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న భావం తో దాతృత్వం తో ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ వారికి స్కూల్ హెడ్ మాస్టర్ మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శాంతి అర్జున్, ప్రధానోపాధ్యాయులు బస్వలింగం,ఉపాధ్యాయులు సుధారాణి, లీలా దేవి, బాల మణి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, మాధవి, ప్రేమ్ కుమార్, సారిక, నవ్య టీచర్, తదితరులు పాల్గొన్నారు.

## చివరి భూములకు నీరు అందించాలని రైతు సంఘం ధర్నా



**సత్తుపల్లి ,అక్షిత న్యూస్:** తల్లాడ స్థానిక మండల కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో సాగునీటి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ మండలంలోని పినపాక రెవిన్యూ పరిధిలో వైరా ప్రాజెక్టు నాలుగవ నంబరు కాలువలో ఉన్న చెత్తను పూడికను తొలగించి చివరి భూముల వరకు నీరు అందించి పంటలను కాపాడాలని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఒకవైపు యూరియా కొరత మరోవైపు ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు ఉన్నా సరైన ప్రణాళిక లేని కారణంగా కాలువలను ఖరీఫ్ సీజన్ కు ముందే రిపేర్లు చేయించని ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది వీటికి ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని అన్నారు.వెంటనే సమస్యను పరిష్కరించాలని లేనిచో రైతులందరినీ సమీకరించి నీళ్లు వచ్చేవరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాని ఉద్దేశించి సాగునీటి అధికారి డి.ఈ మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వటంతో ధర్నాను విరమించారు. కలకోడిమ రెవెన్యూ పరిధిలోని కాలువ గట్లను ఆక్రమణలకు గురవుతున్నాయి అట్టి ఆక్రమణలను తొలగించాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. తొలగిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాచర్ల భారతి, జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణ కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, సేలం పకీరమ్మ, ఆదూరి జీవరత్నం, షేక్ నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# సైబర్ నేరాలు, ఆన్లైన్ వేధింపుల పట్ల జాగ్రత్త

## సైబర్ క్రైమ్ ఏసిపి గిరి కుమార్, ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** మహిళలకు సైబర్ నేరాల పట్ల ఆన్లైన్లో మహిళలపై జరుగుతున్న వేధింపుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని సైబర్ క్రైమ్ ఏసిపి గిరి కుమార్,ఆంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ అన్నారు. గురు వారం సుబేదారిలోని ఆసంత భవన్ లో వనం మహిళా సంఘం సభ్యులకు సి,ఈ,ఓ సిస్టర్ నిర్మల అధ్యక్షతన సైబర్ క్రైమ్స్ మానవ అక్రమ



రవాణా అంశాల పైన అవగాహన కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎసిపి గిరి కుమార్,ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ ఈ డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ సమాజంలో అందరూ ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ఆర్థిక ఇతర వేధింపుల సమస్యలను ఎదుర్కొంటున్నారని దీనికి కారణం సైబర్ నేరాల పట్ల సరైన అవగాహన లేకపోవడమే అన్నారు కావున సంఘములోని ప్రతి మహిళ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగినట్లయితే దాని బారిన పడకుండా ఇతర మహిళలు కూడా అటువంటి నేరాల బారిన పడకుండా బాధితులుగా మార కుండా ఉంటారని తెలిపారు. ఆపద సమయంలో 1930,100 నంబర్లకు సహాయం కోసం సంప్రదించాలన్నారు.కార్యక్రమంలో ఎఫ్ఎంఎం ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ,రిజియన్ ప్రెసిడెంట్ రుమాల్డిన, ట్రెజరర్, రిజి అబ్రహం ,కౌన్సిలర్ అన్నమేరి, డైరెక్టర్ సిస్టర్ సహాయ, అధ్యక్షులు మేరీ, కోఆర్డినేటర్లు కుమ్మరి రవికుమార్, ఎం అజయ్ కుమార్, సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందించారు.

# యూరియా కోసం వచ్చిన రైతులతో మమేకమై పనిచేస్తున్న ఇబ్రహీంపట్నం సీఐ,



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మండలం గురువారం నాడు ఉప్పరిగూడ కోపరేటివ్ బ్యాంకు దగ్గరకు యూరియా కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి రైతులు వచ్చారు. రైతులు క్యూ లైన్ లో నిలబడగా ఆ రైతులతో ఇబ్రహీంపట్నం సే మహేందర్ రెడ్డి ముచ్చటిస్తూ తాను కూడా ఒక రైతు బిడ్డనే అని మాట్లాడుతూ వారికి వాటర్ బాటిల్ పంపిణీ చేసి, వారితో కలిసి టీ తాగి, ఒక రైతుల మారి వారి సాధక బాధకాలు తెలుసుకొని ముచ్చటించారు. ఇందులో ఇబ్రహీంపట్నం ఎస్సై సూర్య తేజ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయిధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం మన్నేపల్లి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం మట్టి మనుషులు జరిపిన చారిత్రక పోరాటంలో 4000 మంది మరణించారని అట్టి పోరాటాన్ని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న యన్డీఏ నరేంద్ర మోడీ ప్రభుత్వం, బిజెపి పార్టీ ఆ పోరాటాన్ని మతకోణంలో హిందూ ముస్లిం పోరాట ంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని నైజాముకు వ్యతిరేకంగా ముగ్దూం మొహియుద్దీన్, షేక్ బందగి , షోయబుల్లాఖాన్ లాంటి ముస్లింలు వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడారని నాటి పోరాటంలో స్థానిక జమీందారులైన రెడ్లు వెలమలతో పోరాడిన తెలంగాణ తొలి అమరుడు కొమరం భీమ్ అని అన్నారు. విసునూరు రామచంద్రారెడ్డి లాంటి జమీందారులతో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, చిట్యాల (చాకలి) ఐలమ్మ లాంటివారు కమ్యూనిస్టు పార్టీ తరపున అనేకమంది పోరాడి జైళ్ళలో శిక్ష అనుభవించారని నాటి పోరాటాన్ని నెహ్రూ ప్రభుత్వ సైన్యాలు అణచివేసి అనేకమంది కమ్యూనిస్టు నాయకులను జైల్లో పెట్టించిందని చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు. నైజాముకు రాజ్ ప్రముఖ్ బిరుదునిచ్చి సత్కరించిందని తమ్మినేని సుబ్బయ్య బోడెపుడి వెంకటేశ్వరరావు లాంటి ఉద్దండలను జైల్లో పెట్టించిందని అన్నారు. సెప్టెంబర్ 17న ఆనాటి పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని రాజకీయ పార్టీలు రకరకాల పేర్లతో చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. ఈనెల 17న భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మంలో జరిగే సాయుధ పోరాట వారోత్సవ సభకు సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీ



హాజరవుతున్నారని, ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని యూరియా కొరతను తీర్చి రైతుల పంటలను కాపాడాలని ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతుంటే ప్రభుత్వాల ప్రణాళిక లేని కారణంగా వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించటం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని, దేశీయ అంతర్జాతీయ పెట్టుబడిదారులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్ర జరుగుతుందని, భూమికి రైతులకు దూరం చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం యూరియాను రైతులకు అందించటం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ప్రతిపక్షాలను కలుపుకొని పోరాటం చేయటంలో లోపం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు ,పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య, సేలం పకీరమ్మ సత్తనపల్లి నరేష్, ఆదోని జీవరత్నం, షేక్ నన్నేసాహెబ్, షేక్ మస్తాన్, ఐలూరి రామిరెడ్డి, కట్టా దర్గయ్య ,పేరసాని వెంకటయ్య, కర్లకంత శ్రీనివాస్ రావు, మేడి బిక్షం, చావా సతీష్, అనుమోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# "దమ్ముంటే కాళేశ్వరం దోపిడి పై సిబిఐ విచారణకు సిద్ధం కావాలి"

## మణుగూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్.




**మణుగూరు / అక్షిత న్యూస్.** మణుగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ గురువారం ప్రజా భవన్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేయండం జరిగింది. ఈ పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కేవలం పబ్లిక్ సిటీ కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది హేయమైన చర్య అన్నారు. "బీఆర్ఎస్ నాయకులకు దమ్ము ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు దోపిడి పై సీబీఐ విచారణ ఎదుర్కొని నిరూపించాలి. విచారణ భయం పట్టినవారే హైకోర్టుకు వెళ్లి కమిషన్ రిపోర్ట్ను శాసనసభకు రాకుండా అడ్డుకున్నారు" అని విమర్శించారు. "మేడిగడ్డలో నీరు నిలువ చేయొద్దని నిపుణులు హెచ్చరించినా, కల్వకుంట్ల చంద్ర శేఖరరావు సొంత నిర్ణయంతో కోట్లాది రూపాయలు వృథా చేసి, నాసిరకం నిర్మాణం చేశారు. ఫలితంగా బీటలు పడ్డాయి. ఇదే నిజం" అని ఆరోపించారు. "ప్రజాదరణ కోల్పోయిన బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా బలం గల నాయకులపై ఆరోపణలు చేస్తోంది. కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పుతో బీఆర్ఎస్ పార్టీని నేలమట్టం చేస్తారు" అని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు ఎండి రహీం, మండల నాయకులు టీవీ సుబ్బారెడ్డి, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, చింతల కృష్ణ, మహబూబ్, కటుకూరి శ్రీను, యువజన నాయకులు పల్లం నాగేశ్వరరావు,

## రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

**రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి**



**అడ్డగూడూరు అక్షిత ప్రతినిధి** రెవిన్యూ సదస్సులో రైతులు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిగా పూర్తిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. అడ్డగూడూరు తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల్లో రైతులు దరఖాస్తు చేసుకున్న పలు సమస్యలను త్వరగా పరిశీలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ నగేష్, ఆర్ ఐ లు, ఉపేందర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఆర్ ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో రుద్రాక్షల మేళా ప్రారంభించిన మానుకొండ రాధా కిషోర్





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో రుద్రాక్ష మేళ ను ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధా కిషోర్ మాట్లాడుతూ రుద్రాక్షలు ధరించి వాటి ప్రతిఫలాలు పొందాలని అన్నారు. గురూజీ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ రుద్రాక్ష ఎంత ప్రవితమైనదని అంతే విధంగా అంత శక్తి కలుగుతుంది మందులు వాడితే తగ్గని రోగాలు కూడా రుద్రాక్ష ధరించడం వల్ల తగ్గుతాయని అన్నారు. మనుషుల పుట్టిన తేదీని బట్టి వాళ్ళ తగ్గట్టు రుద్రాక్షలు ఏర్పాటు చేస్తానని తాను చేసిన కార్యక్రమాల వలన బెనారస్ యూనివర్సిటీ డాక్టరేట్ కూడా ప్రధానం చేసిందని అన్నారు. ఈ రుద్రాక్ష మేళ ఈనెల 18 వరకు ఖమ్మంలో ఉంటుందని వినియోగించుకోవాలని కోరారు.

# సస్టైనబుల్ ఫుడ్ టెక్నాలజీలలో ఆవిష్కరణలకు హైదరాబాదు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** విశ్వవిద్యాలయానికి మద్దతు ఇస్తున్న సైటివా ఈ కేంద్రం పూర్తిగా ప్రారంభమై, స్టార్టప్‌లు, ఇన్నోవేటర్లు పరిశోధకులు సస్టైనబుల్ ఫుడ్ భవిష్యత్తును నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నారు. సెప్టెంబర్ 11 2025 జీవశాస్త్ర రంగంలో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామి మరియు డానహర్ సంస్థలో భాగమైన సైటివా, హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రత్యామ్నాయ ప్రోటీన్ పరిశోధనా కేంద్రం స్థాపనకు ప్రత్యేక గ్రాంట్‌ను అందించింది. ఈ కేంద్రం విశ్వవిద్యాలయ బయో-ఇంక్యూబేటర్ ఆస్పైర్ బయో నెస్ట్ ని భాగంగా ఉంది. ఇది సస్టైనబుల్ ప్రత్యామ్నాయ ప్రోటీన్ పరిశోధనలో ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి రూపకల్పన చేయబడింది. స్టార్టప్‌లు, వ్యాపారవేత్తలు ఈ కొత్త రంగంలో పరిశోధకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు మద్దతును అందిస్తుంది. ప్రస్తుతం ఈ కేంద్రం పూర్తిగా ప్రారంభమై, సస్టైనబుల్ ఫుడ్ భవిష్యత్తును నిర్మించేందుకు కట్టుబడిన ఇన్నోవేటర్లకు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ఆస్పైర్-బయో నెస్ట్ లో సైన్స్-ఆధారిత స్టార్టప్‌లను పెంపొందించే సామర్థ్యం మరింత బలపడింది. ఇది గ్లోబల్ స్థాయిలో జరుగుతున్న సస్టైనబుల్ బయోటెక్నాలజీ ఫుడ్ సిస్టమ్స్ ప్రయత్నాలతో అనుసంధానమై ఉంది.

ఆస్పైర్-బయో నెస్ట్ లో మేము ఎప్పుడూ సైన్స్ ఆధారిత ఆవిష్కరణలకు అనుకూలమైన ఎకోసిస్టమ్ సృష్టించడానికి కృషి చేస్తూనే ఉన్నాం. సైటివా యొక్క విలువైన మద్దతుతో కొత్త ప్రత్యామ్నాయ ప్రోటీన్ పరిశోధనా కేంద్రం మా ఆలోచనను వాస్తవం చేస్తోంది. ఇది భారతదేశ బయోఎకానమీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిఘటనాత్మకమైన విస్తరించగల పరిష్కారాలను నిర్మించేందుకు స్టార్టప్‌లు పరిశోధకులను శక్తివంతం చేస్తుంది" అని ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. అనిల్ కొండ్రెడ్డి, సిఈఓ , ఆస్పైర్-బయో నెస్ట్ తెలిపారు.

"సైన్స్ సస్టైనబిలిటీ కలిసే చోట ఇన్నోవేటర్లకు మద్దతు ఇవ్వడంలో సైటివా కట్టుబడి ఉంది. ఈ పరిశోధనా కేంద్రం సరైన వాతావరణం, వనరులు, సహకారాలను అందించి, ప్రజలకూ భూమికి ప్రయోజనకరమైన పరిష్కారాలను రూపొందించడంలో సహాయపడుతుంది" అని మనోజ్ కుమార్ ఆర్. పనిక్కర్, సైటివా సౌత్ ఆసియా జనరల్ మేనేజర్ అన్నారు. భారతదేశ బయోఎకానమీ ఇటీవల పదహారుసార్లు పెరిగింది ం 2014లో 10 బిలియన్ల నుండి 2024లో 165.7 బిలియన్లకు చేరి, దేశ లో 4% కంటే ఎక్కువ వాటా కలిగి ఉంది. 2030 నాటికి 300 బిలియన్ల విలువైన బయోఎకానమీ సాధించాలనే లక్ష్యంతో, ఇలాంటి పెట్టుబడులు ఆవిష్కరణలకు దారితీసి భారతదేశాన్ని సస్టైనబుల్ బయోటెక్నాలజీ రంగంలో నాయకుడిగా నిలబెడతాయి.

# ఇందిరమ్మ ఇండ్లు వీలైనంత త్వరగా నిర్మించుకోండి

**భూమి పూజ కార్యక్రమంలో మల్లిబాబు యాదవ్**


**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఇందిరమ్మ ఇండ్లను ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా నిర్మించుకోవాలని బిల్లులు కూడా అంత త్వరగా మీ అకౌంట్లో జమవుతాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. గురువారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్మిస్తున్న పలుఇందిరమ్మ ఇండ్లకు మల్లి బాబు యాదవ్, పంచాయతీ కార్యదర్శి శంకర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల వర్గాల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాజకీయాలు వర్గాలకతీతంగా ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తూ మంజూరు చేసి ఇండ్లను నిర్మించడం కార్యక్రమం కొనసాగుతూ ఉందని దానిలో భాగంగా కామేపల్లి మండలంలో 470 ఇండ్లు మంజూరయ్యాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కూడా వేల ఇండ్లు నిర్మించడం జరిగిందని అంతకుముందు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇందిరమ్మ



ఇండ్లు నిర్మించిందని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం యొక్క ఖజానా ఖాళీ చేసి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్ని పట్టించుకోకుండా స్వార్థంతో ఖజానాను

లూటీ చేసినప్పటికీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం తో పాటు కొన్ని సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని రైతులకు ఉచిత విద్యుత్తు కార్యక్రమం గృహ అవసరాలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ కార్యక్రమం మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచితం లాంటి ఎన్నో సదుపాయాలు కల్పించిందని ముఖ్యంగా మన ఉమ్మడి ఖమ్మం జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ కల్పించినందుకు కృషిచేసిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు చల్ల మల్లయ్య పాటిబండ్ల ప్రసాదు మేకల లక్ష్మీనారాయణ బొమ్మగాని వెంకన్న గంట శ్రీను బొమ్మగాని నాగేంద్రబాబు బత్తుల వీరబాబు గౌడుగు రమేషు వేముల నరసింహారావు వేముల నాగ శంకర్ మొగిలి శ్రీను శీలం పుల్లయ్య,దేరంగుల తిరపయ్య తురక బిక్షం బత్తుల రాంబాబు బండి లక్ష్మీనర్సు తిరుమల కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.






# జోరుగా "మైక్రో" ఫైనాన్స్ దందా..!

### గిరిజన పల్లెలు, అమాయక నిరుపేదలే బలి

**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత ప్రతినిధి.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, గుట్ట మల్లారం, బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి, పినపాక, కరకగూడెం మండలాల్లో మైక్రోఫైనాన్స్ పేరుతో వడ్డీ వ్యాపారం చెలరేగిపోతోంది. పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని ప్రైవేట్ కంపెనీలు అధిక వడ్డీలతో రుణాలు ఇస్తూ నిరుపేదలను బారిన పడేస్తున్నాయి.

**రహస్యంగా దందా**

షెడ్యూల్ ఏరియా మణుగూరు లోని గుట్ట మల్లారం పంచాయితీ పరిధిలో ముంబై రిజిస్ట్రేషన్ తో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ పేరుతో ఒక గది అద్దెకు తీసుకొని కొందరు యువకులను సిబ్బందిగా పెట్టుకొని రహస్యంగా కార్యకలాపాలు సాగిస్తు న్నారు. గిరిజన పల్లెలను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తూ గ్రామాల్లో పది మంది మహిళలను ఒక గ్రూప్ గా చేసి ఒకొక్కరి 50 వేల వరకు రుణాలు ఇస్తున్నారు. ఆ గ్రూపు లో ఉన్న పది మంది కూడా ఇన్సూరెన్స్ తీసుకోవాలి ఒక్కొక్క ఇన్సూరెన్స్ 2000 రూపాయాలు తీసుకుంటున్నారు . ఇంతేకాక లోన్ ప్రాసెస్ చేసినందుకు ఒక్కొక్కరికి 1000 నుంచి 1500 వరకు తీసుకుంటున్నారు. ఈ విధంగా షెడ్యూల్ ఏరియాలో గిరిజన గ్రామాల్లోని మహిళలే టార్గెట్ గా చేసుకొని కొన్ని వందల గ్రూపులు ఏర్పాటు చేసి కోట్ల రూపాయల లావాదేవీలు సాగిస్తున్నారు.ఇంత జరుగుతున్న అధికార



యంత్రాంగం మాత్రం కళ్లుమూసుకుంటోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**అడ్డగోలుగా వసూళ్లు**

రోజువారీ కూలీలు, నిరక్షరాస్యులను వాడుకొని సూటికి 5,10 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నారు. రుణం మంజూరు చేసే సమయంలో డాక్యుమెంట్ చార్జీలు, ఇన్సూరెన్స్ పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారు. వాయిదాలు ఆలస్యమైతే ఇంటి గడప దాటి బలవంతపు వసూళ్లకు కూడా దిగిపోతున్నారు.

**భయంతో బతుకులు**

"రోజూ చేసేది కూలి అంతా వడ్డీలకే పోతోంది. పిల్లల భవిష్యత్తు చీకటిలోకి నెట్టబడుతోంది" అని ఒక మహిళ వాపోయింది ."ఇంట్లోకి చొరబడి వసూళ్లు చేస్తున్నారు. పరువు ప్రతిష్టలను పణంగా పెడుతున్నారు" అని ఒక కూలీ ఆవేదన వ్యక్తం చేశాడు. చిరు వ్యాపారులు, కూలీలు, గిరిజనులు భయాందోళనలో జీవనం సాగిస్తున్నారు. అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు



చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

**జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలి**

గిరిజన పల్లెల్లో విచ్చలవిడిగా సాగుతున్న మైక్రోఫైనాన్స్ దందా పేదల జీవనాన్ని కుదిపేస్తోంది. వడ్డీ వ్యాపారుల అణచివేతలతో అమాయకులు ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు అధికారు తక్షణమే జోక్యం చేసుకుని బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇక మనీ లెండర్స్ యాక్ట్ ప్రకారం కూడా, లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నడపడం నేరం.అదే విధంగా ఆర్బిఐ మార్గదర్శ కాలు ప్రకారం మైక్రోఫైనాన్స్ సంస్థలు షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ప్రత్యేక అనుమతి లేకుండా రుణాలు మంజూరు చేయరాదు. అయినా కూడా ప్రైవేట్ కంపెనీలు "ఫైనాన్స్ సొసైటీలు", "మైక్రోఫైనాన్స్ గ్రూపులు" అనే పేర్లతో గిరిజన ప్రాంతాల్లో దందా సాగించడం చట్టానికి విరుద్ధమే. ఇలాంటి కంపెనీలపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ,మేధావులు కోరుతున్నారు.

# దోపిడీ అసమానతలపై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో పోరాడుదాం

### యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ మియాపూర్ డివిజన్ ముజఫర్ అహ్మద్ నగర్ తాంద్ర రామచంద్రయ్య స్మారక భవన్ లో కామ్రేడ్ వద్యా తుకారాం నాయక్ అధ్యక్షతన జరిగింది.

ఈ సభకు యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి హాజరై మాట్లాడుతూ నాటి నైజాం పాలనలో దేశ్ ముఖులు, జాగీరు దారులు, భూస్వాములు, పటేల్ పట్వారీ లు అంతా కలిసి వెట్టిచాకిరి కి ప్రజలను గురి చేస్తూ, లేవి గల్లా ల పేరుతో ప్రజలను పీడించి, దోపిడీ అసమానతలు పెంచిన నాటి వ్యవస్థకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు ల ఆధ్వర్యంలో బాంచెను కాల్మక్తా, అనే విధానం నుండి గుడిసెలు,గుత్పలు, చివరికి ఆత్మరక్షణ కోసం నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి అన్ని ప్రజా పోరాటాలకు ఆదర్శం గా ఉంది అని ఈ పోరాటం లో మూడు




వేల గ్రామాలు విముక్తి కాగా, 4500 మంది అమరత్వం పొందారు, 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగింది అని ఇది చరిత్ర అని ఈ పోరాట ంలో షేక్ బందగి, షోయబుల్లాఖాన్ లాంటి మైనారిటీలు బలి అయ్యారు అని దీన్ని హిందూ ముస్లిం కొట్లాట గా నేడు కొంతమంది మతో న్మాదులు చిత్రీకరణ చేస్తున్నారు అని దీనికి వ్యతిరేకంగా నేడు కమ్యూనిస్టులు ఏకం అయ్యి నేటి తరానికి ఆదర్శంగా నిలుద్దాం అని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య,

అంగడి పుష్ప, ఇస్లావత్ దశరథ్ నాయక్, కర్ర దానయ్య, సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు జి శివాని, యం డి సుల్తానా బేగం,పార్టీ సభ్యులు యం డి రజియా బేగం, ఈశ్వరమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి హుండీ ఆదాయం రూ.10 లక్షల 25వేల 254...

### శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగిందని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ తెలిపారు.హుండీ లెక్కింపు జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో కొనసాగిందని తెలిపారు.193 రోజుల తర్వాత ఆలయంలో జరిగిన హుండీ లెక్కింపులో రూ.10,25,254 (రూ.10 లక్షల 25 వేల రెండు వందల యాభై నాలుగు) ఆదాయం వచ్చిందని దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్,ఈఓ శశిధర్ లు తెలిపారు.హుండీ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు పెడతామని వారు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్,అలయ ధర్మకర్తల మండలి సభ్యులు దండు రమేష్,మహేష్ కుమార్, ఎల్లయ్య,మల్లేష్,దీపక్ గౌడ్, దేవదాయ శాఖ అధికారులు, సేవా సమితి సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ పాఠశాల విద్యార్థులకు గీతంలో సాంకేతిక అవగాహన..



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** పాఠశాల విద్యార్థులలో విద్య, సాంకేతిక అవగాహనను ప్రోత్సహించడంలో భాగంగా, బీరంగూడలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం రెండు రోజుల చేరువయ్యే (ఔట్ రీచ్) కార్యక్రమాన్ని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సెప్టెంబర్ 10-11 తేదీలలో నిర్వహించి ంది. జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం, భవిష్యత్తు ఆవిష్కరణల వైపు యువ మనస్సులను ప్రేరేపించడం లక్ష్యంగా సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కృత్రిమ మేధస్సు (ఏఐ),ఐటీ టూల్స్,రోబోటిక్స్, ఎలక్ట్రానిక్స్,ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లోని ప్రాథమిక భావనలను పరిచయం చేశారు. ఉద్భవిస్తున్న సాంకేతికతలపై ఆచరణాత్మక అవగాహన కల్పించారు బీరంగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పుల్లాభొట్ల వసంత అభ్యర్థన మేరకు,గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి ఆమోదం,పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇది పిల్లల భవిష్యత్ విద్యా ప్రయాణానికి అధునాతన జ్ఞానం, ప్రేరణను పొందేలా చేసింది.ఈ కార్యక్రమాన్ని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.నవీన్ కుమార్ సమన్వయం చేశారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కొమురవెల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులపై విష జ్వరాలపై అప్రమత్తం ఉండాలని కళా ప్రదర్శన నిర్వహిం చారు. ఈ సందర్భంగా సారథి కవి గాయకుడు పిన్నింటి రత్నం కళాకారుల టీం లీడర్ పిల్లిట్ల శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని విష జ్వరాలు అనగా డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ చికున్ గున్యా లాంటి ప్రాణాంతక వ్యాధులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలనిఅన్నారు. ఈగలు దోమలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ప్రతి ఇంట్లో నీటి నిల్వలు ఉండకుండా డ్రై డేగ పాటించాలని మన మందరం పరిశుభ్రత గ్రామంగా తీర్చిదిద్దాలని తన పాటలతో మాటలతో ప్రజలను చైతన్య పరిచారు, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, సారథి కళాకారులు సనువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్, పన్నీరు శ్రీనివాస్, తండా బిక్షపతి,ఎల్లా సిద్ధులు, రాచపల్లి శైలజ,తదితరులు గ్రామపంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

# అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ.



**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత న్యూస్.**

అటవీ సంరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ధైర్యవంతమైన అటవీ సిబ్బందిని స్మరించుకుంటూ ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 11న నిర్వహించే "అటవీ అమరవీరుల దినోత్సవం" కొత్తగూడెంలో ఘనంగా జరిగింది. తదనంతరం ప్రకాశం స్టేడియం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ, సి ఎస్ ఆర్ ఫారెస్ట్ సెంట్రల్ పార్క్, లక్ష్మీదేవిపల్లి వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో జిల్లాలోని అన్ని అటవీ విభాగాల నుంచి వచ్చిన దాదాపు 500 అటవీ సిబ్బంది పాల్గొని, అటవీ సంరక్షణ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేశారు.

తరువాత వేదిక వద్ద అమరవీరులను స్మరించుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, జిల్లా అటవీ అధికారి ముఖ్య అతిథులుగా హాజరై, అటవీ సిబ్బంది వీరశౌర్యాన్ని స్మరించారు. అటవీ విభాగం అధికారులు మాట్లాడుతూ%ౌ% "అటవీ సంరక్షణలో తమ ప్రాణాలను అర్పించిన సిబ్బంది త్యాగం ఎప్పటికీ మరువలేనిది. ఈ కార్యక్రమాల ద్వారా వారి కృషిని కొత్త తరాలకు పరిచయం చేస్తూ, అటవీ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించడమే మా లక్ష్యం" అని తెలిపారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరంలోని స్థానిక ఎస్పీ ఆఫీస్ రోడ్డు పాత శివాలయం దగ్గరలో నివసిస్తున్న అనిగల సాయి (నిరుద్యోగి) భార్య అనిగల హారికకు కిడ్నీ సమస్య చర్మ సమస్యలు కీళ్లవాపులు తదితర అనేక సమస్యలతో గత ఆరు నెలలుగా ఇబ్బందులకు గురవుతున్నది. వారి దంపతులకు సంతానంగా 5 సంవత్సరాల కొడుకు,11 నెలల కూతురు అనిగల సాయికి వయసు పైబడిన తల్లి కూడా ఉన్నది. సాయి తన భార్య హారిక చికిత్స నిమిత్తం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ నిత్యం సెలవులు తీసుకుంటున్నాడని ఇటీవలే యాజమాన్యం తనని ఉద్యోగం నుంచి తీసేశారు. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సాయి కుటుంబం పల్లా కిరణ్ ని సంప్రదించగా పల్లా కిరణ్ యుద్ధ ప్రాతిపదికన వారికి ఆర్థిక సహాయం బియ్యం నిత్యవసర సరుకులు కూరగాయలు అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు.



**నిరుపేద వికలాంగురాలి కుటుంబానికి అండగా పల్లా కిరణ్**

ఖమ్మం స్థానిక శుక్రవారి పేటలో షేక్ బేబీ (65) జన్మతరహా వికలాంగురాలు ముస్లిం మైనారిటీకి చెందిన నిరుపేద కుటుంబం. ఇటీవలే అనారోగ్యంతో మరణించిన షేక్ బేబీకి దహన సంస్కారాలకు కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం బియ్యం అందజేసి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.





# తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించే శక్తుల కుట్రలను తిప్పి కొట్టాలి





**సత్తుపల్లి , అక్షిత న్యూస్:** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపిన పోరాట యోధులను అవమానపరిచే బిజెపి మతోన్మాద శక్తుల కుట్రలను ఎండగట్టాలని బండారు రమేష్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం – ప్రాముఖ్యత అంశంపై సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిద్ధారం గ్రామంలో సదస్సు పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి అధ్యక్షతన జరిగింది. బండారు రమేష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలలో సిపిఎం ముందుకు పోతున్నదని అన్నారు. నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి రజాకారులకు ముచ్చె మటలు పట్టించి నీ భాంచన్ కాల్మొక్త దొర అనే బానిసత్వాన్ని ఎదిరించి తిరగబడిన గొప్ప పోరాటం అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో 4,000 మంది అమరులైనారు. 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర ఎర్రజెండాదే అన్నారు. ఇలాంటి చరిత్రను వక్రీకరిస్తూ బిజెపి హిందువులకు ముస్లింలకు మధ్య జరిగిన చరిత్ర అంటూ పక్కదారి పట్టిస్తున్నారని సాయుధ పోరాట చరిత్ర గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని వారు అన్నారు. కాబట్టి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను గ్రామ గ్రామాన జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, పార్టీ డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, మండల కమిటీ సభ్యులు యలగం రాములు, అయినంపూడి సరందరావు, యలగం కృష్ణ, కావూరి వెంకటేశ్వరరావు, ఆంగోతి చిట్టెమ్మ, బెజవాడ లక్ష్మీనారాయణ, రేసు లక్ష్మి, సీతామహాలక్ష్మి, రమాదేవి, మంగమ్మ, మురళి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15న నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. నిన్న నేలకొండపల్లి మండల కేంద్రంలోని అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతాను అని బహిరంగంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు వృద్ధులకు వితంతువులు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు సమస్త పింఛన్దారులకు పెన్షన్ పెంచుతా అని 55 లక్షల మంది పింఛన్దారులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా కూడా పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మన నాయకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తాడోపేడు సోమవారం 15 న జరగబోయే తహశీల్దార్ కార్యాలయం ముట్టడిలో ప్రతి ఒక్క పెన్షన్ దారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగ తోళ్ళ వెంకన్న మాదిగ రాయబారపు గురవయ్య మాదిగ ఎమ్మెస్పి మండల నాయకులు చారి శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు మారేపల్లి రామదాసు మాదిగఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ కుక్కల లక్ష్మి చారి తదితరులు పాల్గొన్నారు.